




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

ఆదివారం 25 మే 2025


# చెరువుల్లో మట్టి దోపిడీ

## - హైవే రోడ్డు మాటున ఇటుక బట్టీల్లోకి సరఫరా

## - చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న ఇరిగేషన్ అండ్ రెవెన్యూ అధికారులు

*సంగారెడ్డి మేజర్ న్యూస్ :* సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలోని నందికండి గ్రామంలో వెంకటయ్య చెరువు నుంచి అక్రమంగా మట్టి తవ్వకాలు కొనసాగుతున్నాయి. స్థానికుల సమాచారం ప్రకారం, గోరంత అనుమతులు పొందిన వారే కొండంత మట్టిని తవ్వుతూ బట్టీలకు సరఫరా చేస్తుండడం గమనార్హం. హైవే పనుల కోసం మాత్రమే అనుమతులు ఉన్నా, ఆయా మాఫియా గుంపులు హైవే మాటున ఇటుక బట్టీలకు మట్టిని తరలిస్తున్నారు.చూసినా చూడనట్టు అధికారులు:ఇరిగేషన్, రెవెన్యూ, పోలీసు శాఖల నిఘా నామమాత్రంగా ఉండటంతో అక్రమ మట్టితవ్వకాల దందా యథేచ్ఛగా సాగుతోంది. పలుమార్లు అధికారుల దృష్టికి వెళ్లిన సమాచారానికీ స్పందన





లేకపోవడం, స్థానికంగా అధికార పార్టీకి చెందిన కొంతమంది నాయకుల కతనంతో ఈ దందా కొనసాగుతోందని స్థానికుల అభిప్రాయం.ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి:
ఈ అక్రమ తవ్వకాల వల్ల ప్రభుత్వం ఆర్థికంగా నష్టపోతోంది. మట్టి తరలింపుపై పర్యవేక్షణ లేకపోవడంతో ప్రభుత్వ ఆదాయం నేరుగా ప్రైవేటు గుట్టల్లోకి వెళ్తోందన్న వాదనలు బలంగా వినిపిస్తున్నాయి.

**సదాశివపేట ఎమ్మార్వో స్పందన:**

ఈ నేపథ్యంలో స్పందించిన సదాశివపేట ఎమ్మార్వో మాట్లాడుతూ, "కలెక్టర్ ఆదేశాల మేరకు చెరువులో మట్టి తీయడానికి అనుమతి హైవే పనులకే మాత్రమే ఉంది. ఇటుక బట్టీలకు లేదా ప్రైవేటు సంస్థలకు



విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం" అని స్పష్టం చేశారు. అయితే, జరుగుతున్న తవ్వకాలపై ఎలాంటి చర్యలు తీసుకున్నారన్నదే ఇప్పుడు ప్రధానంగా నిలుస్తోంది. అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది : మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మిగతా 5లో

## ప్రైవేట్ పాఠశాలలు వద్దు ప్రభుత్వ బడులే ముద్దు

## విద్యాప్రమాణాల అభివృద్ధికై కృషి

## : జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి



మిగతా 5లో

## రైతులకు పచ్చి రొట్ట ఎరువులు 50% సబ్సిడీ - మండల వ్యవసాయ అధికారి సతీష్



మిగతా 2లో

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ఎంపిక ప్రక్రియ మరియు రాజీవ్ యువవికాస్ పథకాల ఎంపిక ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించిన ఎమ్మెల్యే





మిగతా 4లో

# ముగిసిన ఐదు రోజుల ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమం

కొల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు 5 రోజుల పాటు కెపాసిటీ బిల్డింగ్ ట్రైనింగ్ (వృత్యంతర శిక్షణ) ను ఈనెల 20వ తేదీ నుండి 24వ తేదీ వరకు ఐదు రోజులపాటు శిక్షణను కేజీ వి బి కొల్చారం నందు నిర్వహించగా శనివారం శిక్షణ కార్యక్రమం ముగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోర్సు డైరెక్టర్ మండల విద్యాధికారి సత్యనారాయణ రావు సార్ వ్యవహరించగా, 8 మంది రిసోర్స్ పర్సన్లు వివిధ అంశాలపై ఉపాధ్యాయులకు ఐదు రోజులపాటు శిక్షణను అందించారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులందరూ కూడా




ట్రైనింగ్ లో నేర్చుకున్న వివిధ అంశాలను తప్పనిసరిగా పాఠశాలకు వెళ్లిన



అనంతరం ఆచరించాలని విద్యార్థులలో లెర్నింగ్ ఔటకామెడ్ పెంపొందించాలని మరియు ఈ విద్యా సంవత్సరంలో పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంపొందించాలని విద్యాధికారి సత్యనారాయణ రావు సార్ ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగించి శిక్షణను ముగించారు. ఇట్టి కార్యక్రమంలో మండలములోని ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు, అన్ని పాఠశాల ఉపాధ్యాయులు, మండల కోఆర్డినేటర్ సంపత్ కుమార్ మరియు సిఆర్పిలు సాయికుమార్, శ్రీనివాస్, రాములు పాల్గొన్నారు.

## విల్ చైర్ తో స్వేచ్ఛకు నడక

పటాన్ చేరు మేజర్ న్యూస్ : పటాన్ చేరు పట్టణానికి చెందిన రమేష్ కండర క్షీణిత వ్యాధితో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న టీ.ఎం.డీ.ఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడపతి రవికుమార్ డప్పు అరవింద్ దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి తన సొంత నిధులతో వీల్ చైర్ బహుమతిగా ఆయనకు అందజేయడం జరిగింది.. మెట్టు శ్రీధర్ మాట్లాడుతూ.... యువత సామాజిక సేవలో మంచి పనులకు ముందడుగు వేయాలని అలాగే ప్రతి ఒక్క పని బాధ్యతయుతంగా తీసుకోవాలని ఆయన అన్నారు.. వీల్ చైర్ అందజేసినందుకు అభినందనలు తెలుపుతూ– సంతోషాలు తమ ఆనందాన్ని వెతుక్కుంటే సమాజమంతా సుభిక్షంగా ఉంటుందని వారు అభిప్రాయపడటం జరిగింది..ఎన్నో రోజుల నుండి అతను వీల్ చైర్ లేక సతమతపడుతూ తనలో తాను కుమిలిపోతూ నాకు ఎవరు సహాయం చేస్తారని వెయ్యి కళ్ళతో వేచి చూస్తున్న సమయంలో– మానవత్వం



చాటుకున్న డప్పు అరవింద్ ,రవి కుమార్ కు మరోసారి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో బాపు, వెంకన్న ,మణిరత్నం ,కౌశిక్ ,అఖిల్ ,బాను ,కిషోర్ ,శివాజీ ,పవన్ ,చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు పచ్చి రొట్ట ఎరువులు 50% సబ్సిడీ
## – మండల వ్యవసాయ అధికారి సతీష్



రైతులు పచ్చిరొట్ట ఎరువులు సాగు చేసుకుంటే నేల బౌతిక స్థితి మెరుగుపడి గుల్లగా మారుతుందని మండల వ్యవసాయ అధికారి సతీష్ తెలిపారు.మండలంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం నందు పచ్చి రొట్ట ఎరువుల పంపినిని ప్రారంబించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ బోయిని నిర్మల జయరాజ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు పచ్చి రొట్ట ఎరువులు 50% సబ్సిడీ పై కొహెడ మండలంలోని అగ్రోస్ రైతు సేవా కేంద్రం,డీసీఎంఎస్ లో అందుబాటులో ఉన్నాయని,రైతులు పచ్చిరొట్ట వేయడం వల్ల ఎకరానీకి10 టన్నుల పచ్చి రొట్ట ఏరువు లబిస్తుంది.60 కిలోల నత్రజని15 కేజీల భాస్వరం 50 కేజీల పొటాష్ భూమిలో కలుస్తుందన్నారు.పచ్చి రొట్ట ఎరువులు వేసుకోవడం వల్ల నేల బౌతిక స్థితి మెరుగుపడి,భూమి గుల్లగా మారి నేలలోకి నీరు ఇంకే గుణం పెరుగుతుందని,నెలలో సేంద్రీయ పదార్థం పెరగడ%శీ% వల్ల సూక్ష్మ జీవులు వృద్ధి చెంది,జీవ రసాయనిక చర్యల వల్ల నేల సారం పెరగడమే కాక,నేల సంపూర్ణ ఆరోగ్యాన్ని సంతరించుకొని ఉత్పాదక సామర్థ్యాన్ని పెంచుకుంటుందని చెప్పారు.భూమిలో రసాయన ఎరువులు వేసినపుడు వాటి లభ్యత పెరగడానికి హరిత ఎరువులు ఉపయోగ పడతాయన్నారు.కలుపు మొక్కలు పెరగకుండా నివారించవచ్చని,చౌడు భూముల పునరుద్దరణకు ఉపయోగపడుతుందన్నారు.ఎకరానికి 12 నుండి 15 కిలోల విత్తనం అవసరం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ భీమిరెడ్డి తిరుపతిరెడ్డి వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీధర్ రెడ్డి,మైపాల్ రెడ్డి,రాకేష్,రైతులు తదితరులు పాల్గొన్నారు

# జీలుగ విత్తనాలు పంపిణీ

కుకునూరుపల్లి,మేజర్ న్యూస్ : రైతులకు పచ్చి రొట్ట ఎరువు కోసం జీలుగ విత్తనాలను రాష్ట్ర ప్రభుత్వం 50% సబ్సిడీతో అందిస్తుందని ఏఎంసి చైర్మన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి అన్నారు.కుకునూరుపల్లి మండల కేంద్రంలో శనివారం ఆగ్రోస్ ఫర్టిలైజర్ వద్ద రైతులకు జీలగ విత్తనాలను అందజేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ,వర్షాలు కురిసిన తర్వాత రైతులు జీలుగా విత్తనాలను నాటుకోవాలని రైతులకు సూచించారు.జీలుగ విత్తనాలు కావలసిన రైతులు పట్టాదారు పాస్ బుక్ ఆధార్ కార్డు జిరాక్సులతో ఆగ్రోస్ ఫర్టిలైజర్ షాపు వద్ద సంప్రదించాలనిఅన్నారు.ఈ కార్యక్రమంలో ఏవో గోవిందరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సత్యం గౌడ్, శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రెడ్డమైన రవీందర్,మాజీ ఎంపీటీసీ తూం




మహేందర్,మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి,కోల ఉపేందర్,తాడూరి రమేష్,తూం నవీన్,ఏఈఓ లు తదితరులు పాల్గొన్నారు.

# యువత దేశ సేవకు పునరంకితమవ్వాలి
**–రాఘవాపూర్ లో ఆపరేషన్ సింధూరికి సంఘీభావ ర్యాలీ 2కే రన్, రూరల్ సీఐ శ్రీను**




సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్: యువత దేశ సేవకు పునర్ అంకితం అవ్వాలని సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను అన్నారు. శనివారం సిద్దిపేట రూరల్ మండలం రాఘవపూర్ గ్రామంలో పెహల్గావ్ ఉగ్రదాడికి వ్యతిరేకంగా భారత త్రివిధ దళాలు చేసిన ఆపరేషన్ సింధూర్ కు సంఘీభావంగా గ్యార ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో సంఘీభావ ర్యాలీ, 2కే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాకిస్తాన్ తో జరిగిన యుద్ధంలో గ్రామం తరపు నుండి పాల్గొని వచ్చిన శ్రవణ్ గౌడ్ ను ఆదర్శంగా తీసుకొని యువత దేశ సేవ కోసం ముందుకు రావాలని సూచించారు. అనంతరం 2కే రన్ లో పాల్గొన్న విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఏర్వ రమేష్, వాకర్స్ మరియు రన్నర్స్ అసోసియేషన్ సభ్యులు కే కనకరాజు, ఎం అనిల్, వెంకటస్వామి, జి అశోక్ గౌడ్, రాజు, తిరుపతి,అంజి, యాదగిరి, శేఖర్, మహేష్, గ్రామ యువకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా పని చేసి
## మహిళా ప్రగతికి కృషి చేస్తా
**– మహిళ సమాఖ్య నూతన అధ్యక్షురాలు సౌజన్య రెడ్డి**



చిన్న శంకరంపేట మేజర్ న్యూస్ : నిజాయితీగా పారదర్శకంగా పని చేసి మహిళా ఆర్థిక సాధికారత ప్రగతి కి కృషి చేస్తానని చిన్న శంకరంపేట మండల మహిళా సమాఖ్య కు నూతనంగా ఎన్నికైన అధ్యక్షురాలు జంగరాయి గ్రామానికి చెందిన ఆవుల సౌజన్య రెడ్డి తెలిపారు శుక్రవారం మండల మహిళా సమాఖ్య భవనంలో జరిగిన నూతన కార్యవర్గ ఎన్నికల్లో అధ్యక్షురాలిగా ఎన్ని కయ్యారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి విశ్వాసంతో అప్పగించిన బాధ్యతలను తన సహచర సభ్యుల తో కలిసి సక్రమంగా నిర్వహించి మండలం లోని మహిళా సంఘాల ఆర్థిక సామాజిక అభివృద్ధికి పురోగతి సాధించడానికి సంబధిత డి ఆర్ డి ఏ – ఐకేపీ శాఖ అధికార యంత్రాంగం సూచనలు మేరకు కృషి చేస్తానన్నారుతనను ఎన్నుకున్న ప్రతి మహిళా సోదరి కి కృతజ్ఞత తెలిపారు.

## చిన్న శంకరంపేటలో భారత సైనికులకు మద్దతుగా
## : ప్రభుత్వ ఉపాధ్యాయుల సంఘీభావ ర్యాలీ



చిన్న శంకరంపేట మేజర్ న్యూస్ : భారత సైనికులకు మద్దతుగా శనివారం మండల కేంద్రమైన చిన్న శంకరంపేటలో ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించారు చిన్న శంకరంపేట లోని మోడల్ పాఠశాలలో శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో త్రివర్ణ పథకాలను పట్టుకొని ర్యాలీ నిర్వహించారు భారత్కు సైనికులకు మద్దతుగా పాకిస్తాన్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు పాకిస్తాన్ ముష్కర్ల చేతిలో మృతి చెందిన భారత సైనికుల కు సంతాపం తెలిపారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కృష్ణవేణి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణలో ఇల్లు కోల్పోయిన బాధితులకు న్యాయం చేయాలి



## కార్పొరేటర్ మహేందర్

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : మూసాపేట్ చౌరస్తా నుండి ఆంజనేయ నగర్ చౌరస్తా వరకు రోడ్డు విస్తరణలో భాగంగా మూసాపేట్ ఇందిరా గాంధీ విగ్రహం వద్ద కూల్చిన షాపులకు రోడ్డు విస్తరణకి పోగా మిగిలిన 20 ఫీట్ స్థలంలోనే మళ్లీ అక్కడే వారికి షాపులు నిర్మించడమా లేక ప్రత్యామ్నాయ షాపులు ఏర్పాటు చేసి 8 కుటుంబాలని ఆదుకోవాలని జిహెచ్ఎంసి కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ కి మూసాపేట్ కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిహెచ్ఎంసి అధికారులు కనీసం ఎలాంటి ఇన్ఫర్మేషన్ అయినా ఇచ్చి ఉంటే వ్యాపారులకి కొంత ఆస్తి నష్టం వ్యాపారులకు తగ్గేదన్నారు. ఇందిరా గాంధీ బొమ్మ సమీపంలో ఒక ఎనిమిది షాపులు నాడు కేంద్ర మంత్రిగా ఉన్న బండారు దత్తాత్రేయ అన్ని పర్మిషన్లతో షాపులు పెట్టించారని,అక్కడే గత సంవత్సరాలు 15 సంవత్సరాలుగా వ్యాపారం చేసుకుంటున్నటువంటి ఈ కుటుంబాలకు జిహెచ్ఎంసి స్థలం కేటాయించాలని కోరార .రోడ్డు విస్తరణ జరిగినప్పటికీ, రోడ్డు విస్తరణ జరిగినాక మిగిలే 20 ఫీట్స్ ప్రభుత్వ స్థలం అక్కడుంటుందని అక్కడే వీరికి ఉపాధి అందే విధంగా షట్టర్లు నిర్మించాలని కమిషనర్ ని కోరారు, అలా కాకుండా 2008లో అప్పటి డిప్యూటీ కమిషనర్ మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ వీరికి వేరే జాగాలో షట్టర్లు నిర్మించి ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చి దానిని తుంగలో తొక్కారని వారికి గుర్తు చేశారు. కనీసం తమరైన ఈ చిరు వ్యాపారులకు ఏదో ఒక విధంగా ఉపాధి అందే విధంగా షట్టర్లు నిర్మించే ఆలోచన చేయాలని కమిషనర్ కి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో భాసెట్టి నర్సింగ్ రావు , షాపు ఓనర్లు, బిజెపి సీనియర్ నాయకులు ప్రశాంత్ రెడ్డి , కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బోర్డు తిప్పేసిన ప్యూరోపాల్ ఐటీ సంస్థ బాధిత నిరుద్యోగులకు న్యాయం చేయాలి

## ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ డిమాండ్




ముషీరాబాద్ మేజర్ న్యూస్ :నేరపూరిత నమ్మక ద్రోహం చేస్తున్న హైదరాబాద్ మాదాపూర్, గచ్చి బౌలి లోని స్కిల్ హబ్ వంటి నకిలీ ఐటీ జాబ్ కన్సల్టెన్సీ లను మూసివేయాలని, బోర్డు తిప్పేసిన ప్యూరోపాల్ క్రియేషన్స్ %ఏ% ఐటీ సోలుషన్స్ కంపెనీ బాధిత నిరుద్యోగులకు న్యాయం చేయాలనీ ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ డిమాండ్ చేసారు. ప్యూరోపాల్ ఐటీ సంస్థ బాధిత నిరుద్యోగులకు న్యాయం చేయాలనీ, నకిలీ ఐటీ జాబ్ కన్సల్టెన్సీ లను మూసివేయాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్, ఇందిరా పార్క్, ధర్నా చౌక్ వద్ద శనివారం ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. బాధిత నిరుద్యోగులతోపాటు పాల్గొన్న డాక్టర్ దిడ్డి సుధాకర్ ధర్నానుద్దేశించి మాట్లాడుతూ ఐటీ కంపెనీల్లో ఉద్యోగాలు ఉన్నాయని, తమ వద్ద శిక్షణ పొందితే ఆయా సంస్థల్లో జాబ్ గ్యారెంటీ అంటూ నిరుద్యోగులను ఆకర్షించి మాదాపూర్ లోని స్కిల్ హబ్ కన్సల్టెన్సీ సంస్థ మోసపూరితంగా గచ్చి బౌలి లోని ప్యూరోపాల్ ఐటీ సోలుషన్స్ లో ఉద్యోగాలు ఇప్పించిందని, ప్యూరోపాల్ ఐటీ సోలుషన్స్ ఒక్కొక్కరి నుండి లాప్ టాప్, సెక్యూరిటీ డిపాజిట్ కింద రెండు లక్షలు తీసుకొని ఉద్యోగాలు ఇచ్చిందని, చేరిన రెండు నెలలకే జీతాలు కూడా ఇవ్వకుండా ఆ కంపెనీ బోర్డ్ తిప్పేసిందని, దింతో దాదాపు 200 మంది ఉద్యోగులు రోడ్డున పడ్డారని చెప్పారు గచ్చి బౌలి పోలీస్ స్టేషన్ లో బాధితులు ఫిర్యాదు చేసి వారం రోజులు గడిసిన ఇప్పటివరకు పోలీసులు వారిపై చెర్యలు తీసుకోలేదని అయన వాపోయారు. నకిలీ ఐటీ జాబ్ కన్సల్టెన్సీ లు, కంపెనీలు భారీ మొత్తంలో డబ్బు వసూలు చేస్తూ తప్పుడు హామీలతో అనేక మంది ఐటీ ఉద్యోగ ఆశావహులను మోసం చేస్తున్నారని అన్నారు. నకిలీ ఐటీ జాబ్ రాకెట్‌లను అరికట్టేందుకు ప్రత్యేక స్పెషల్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలనీ డాక్టర్ దిడ్డి సుధాకర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.ఈ ధర్నాలో ఆప్ నేతలు డా. లక్ష్య నాయుడు, రాకేష్ రెడ్డి, బాబూలాల్ పవార్, అజీమ్ బేగ్, రాకేష్ రెడ్డి, షాబాజ్, లియాఖత్ ఖాన్, హేమ జిల్లోజు, మదన్ లాల్, గుత్తా నాగేశ్వర్ రావు, టి. రాకేష్ సింగ్, సోహైల్, దర్శనం రమేష్, అబ్బాస్, జీషాన్, రామన్ స్వామి మరియు భాదితులు, తదితరులు పాల్గొన్నారు.

# పశువుల వధను అడ్డుకోవాలి..




హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : బక్రీద్ పర్వదినాన జరిగే పశువధను అడ్డుకోవాలని భారతీయ ప్రాణి మిత్ర సంఘ్ నేతలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో సంఘం సెక్రెటరీ మహేష్ అగర్వాల్ , జాయింట్ సెక్రెటరీ రితేష్ జాగిర్ధర్, ఉపాధ్యక్షుడు జస్వత్ పటేల్ లతో కలిసి అధ్యక్షుడు జస్రాజ్ శ్రీ శ్రీ మాల్ మాట్లాడారు. నగరానికి పశు వులు ఎందుకు వస్తున్నాయని ప్రశ్నించాడు. బక్రీద్ పర్వదినాన నగరంలో దాదాపు పదివేల పశువుల వద జరుగుతున్నట్లు సమాచారం అన్నారు. రాతపూర్వక పర్మిషన్ ఉన్న పశువులు మాత్రమే నగరానికి తేవాలని అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి పశువులు రాకుండా చెక్పోస్టులను పోలీసులు ఏర్పాటు చేయాలని కోరారు. డ్రోన్స్ ద్వారా నగరాన్ని జల్లెడ కొట్టాలని విజ్ఞప్తి చేశారు. పశువులను స్లాటర్ హౌసెస్ లో మాత్రమే వద చేయాలని సూచించారు. గూడ్స్ క్యారియర్ లో వస్తున్న పశువులను అడ్డుకోవాలని తెలిపారు. యానిమల్ క్యారియర్లను మాత్రమే అనుమతించాలని చెప్పారు. నగరం చుట్టుపక్కల దాదాపు 200 స్లాటర్ హౌసెస్ ఉన్నట్టు వెల్లడించారు. ఈ ఘటనపై గత మూడు రోజులుగా ట్రాన్స్పోర్ట్ కమిషనర్ డీజీపీని కలిసేందుకు ప్రయత్నించిన తమకు సాధ్యపడటం లేదని పేర్కొన్నారు.

### మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్‌లో... బీజేపీ ఆధ్వర్యంలో 'తిరంగా యాత్ర' ర్యాలీ



కాప్రా, మేజర్ న్యూస్: ఆపరేషన్ సింధూర్ విజయోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ లో బీజేపీ ఆధ్వర్యంలో 'తిరంగా యాత్ర' ర్యాలీ నిర్వహించారు. స్వామి వివేకానంద విగ్రహం నుండి ఇంద్రనగర్ చౌరస్తా, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వరకు తిరంగా యాత్ర ర్యాలీ కొనసాగింది.డివిజన్ బిజెపి పార్టీ అధ్యక్షులు మునిగంటి రామ్ ప్రదీప్ ఆధ్వర్యంలో నిర్వహించిన తిరంగా యాత్ర ర్యాలీలో ముఖ్య అతిథులుగా మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, మాజీ శాసన సభ్యులు భేతి సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్ధన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా నాయకురా లు శిల్పారెడ్డి, రాష్ట్ర నాయ కులు మర్రి మోహన్ రెడ్డి, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటెల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ వీ ఎస్ ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ.. కాశ్మీర్లో భారత పర్యాటకులపై పాకిస్తాన్ ఉగ్రవాదులు దాడి చేసిన 24 గంటలు గడవక ముందే భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్రంగా స్పందించారని తెలిపారు.
దీంతో భారత ఆర్మీ రంగంలోకి దిగి యుద్ధ ట్యాంకులు, విమానాలతో వెళ్లి పాకిస్తాన్ ఏడు ఉగ్రవాద శిబిరాలపై దాడి చేసి తీవ్ర వాదులను అంతమందించిందన్నారు. పాకిస్థాన్ ను, భారత్ కాళ్లపై మోకరిల్లే విధంగా చేయడం మనందరికీ ఎంతో గర్వకా రణం అని చెప్పారు. ఈ సందర్భంగా ఉగ్రవాదుల చేతిలో అమరులైన భారత పర్యాటకులకు, ఆ యుద్ధంలో వీరమరణం పొందిన భారత సైనికులకు రెండు నిమిషాలు మౌనం పాటించి వినమ్రంగా నివాళులర్పించారు. ఈ ర్యాలీలో బిజెపి రాష్ట్ర, జిల్లా, డివిజన్ ల నాయకులు, నాయకురాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం : మందుముల పరమేశ్వర్ రెడ్డి



కాప్రా,మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్ ) పేదలకు వరమని కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి అన్నారు. ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని మల్లాపూర్ కి సంబంధించిన ఎండి.మిస్బా గత కొంత కాలంగా అనారోగ్య సమస్య తో బాధపడుతు న్నాడు. బాధితుడికి నగరంలోని బసవతారకం ఆసుపత్రిలో వైద్య చికిత్స చేపించాలని,ఇందుకు ఆర్థిక సహాయం చేయాలని కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కోరారు. దీనికి స్పందించిన పరమేశ్వర రెడ్డి బాధితుడి చేత సీఎంఆర్ ఎఫ్ కు దరఖాస్తు చేయించాడు. దీనిని పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి, అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎంఆర్ ఎఫ్ ద్వారా 5,00,000/- రూపాయలు మంజూరు చేశారు. సంబంధించిన ఎల్ ఓసీ పత్రాన్ని శనివారం ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా బాధితుడికుటుంబ సభ్యులకు అంద జేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్, ఈగ ఆంజనేయులు, శ్రీకాంత్ రెడ్డి, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు నిర్మాణ పనులు స్థానికులకు ఇబ్బంది లేకుండా చేపట్టాలి : చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : పాపిరెడ్డి నగర్లోని జరుగుతున్న సిసి రోడ్ల నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ, స్థానికులకు ఇబ్బంది కలగకుండా సకాలంలో పూర్తి చేయాలని పాపిరెడ్డి నగర్ కాంటెస్టడు అధ్యక్షులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి కాంట్రాక్ట్ సిబ్బందికి తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే, పిఎసి చైర్మన్ అరేకపూడి గాంధీ ,కూకట్ పల్లి డివిజన్ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు బస్తి లోని రోడ్డు నంబర్ 3సి బ్లాక్,3 బి బ్లాక్,4 బి బ్లాక్, 15 బి బ్లాక్ లలో మొదలు పెట్టిన సిసి రోడ్ల నిర్మాణ పను లను పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ సిసి రోడ్ల నిర్మాణ పనులను చేపడుతున్న అధికార సిబ్బందికి కాలనీ వాసులు కాలనీ వాసులకు ఇబ్బంది కలగకుండా అధికార సిబ్బంది ఒకరికి ఒకరు సహక రించు కోవాలని అన్నారు.. కార్యక్రమంలో పాపిరెడ్డి సీనియర్ నాయకులు చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, యాదగిరి మేస్త్రి, షమీమ్ పాషా, అక్కిరెడ్డి, దామోదర్ రెడ్డి, అరుణ్ పంతులు, రఘుమా రెడ్డి, రాము గౌడ్, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ చారి, నర్సిం హారెడ్డి, జగదీష్ ప్రసాద్, సర్వర్, మీన, వసంత దేవి స్థానిక నేతలు పాల్గొన్నారు.

# నేడే ప్రకృతి ఆరోగ్య మహాసభ ..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : సిద్ధార్థ ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఈనెల 25న ఆదివారం ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే ప్రకృతి ఆరోగ్య మహాసభ లను జయప్రదం చేయాలని పలువురు ఆరోగ్య అభిమానులు విజ్ఞప్తి చేశారు. శనివారం తార్నాకలో వారు మహాసభ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ ప్రకృతి ఆరోగ్య మహాసభకు ముఖ్య అతిథులుగా ప్రముఖ ప్రకృతి ప్రేమికుడు కవి గాయకుడు జయరాజు, జలసాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు దుచ్చెర్ల సత్యనారాయణ, ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఖాసిం తదితరులు ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారని వెల్లడించారు. ఈ పోస్టర్ను ఆవిష్కరించిన వారిలో తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు నర్సయ్య, నిర్వాహకులు చింత రెడ్డి వీరారెడ్డి, చాలా లింగయ్య, కందుల వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, కాకునూరి సుధాకర్, పునిరెడ్డి జైపాల్ రెడ్డి, రాకేష్, నగేష్ తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ఎంపిక ప్రక్రియ మరియు రాజీవ్ యువవికాస్ పథకాల ఎంపిక ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించిన ఎమ్మెల్యే



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణంలోని ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో శనివారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ మరియు రాజీవ్ యువ వికాస్ పథకంలోని లబ్ధిదారులను త్వరగా ఎంపిక చేయాలని నియోజకవర్గంలోని అన్ని మండలాల ఎంపీడీవో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి అధికారులతో మాట్లాడుతూ అర్హులైన బహు నిరు పేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ఎంపిక ప్రక్రియను తొందరగా పూర్తి చేసి ప్రొసిడింగ్ పత్రాలను అందివ్వాలని అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద నిరుద్యోగ యువకుల కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ఎంపిక ప్రక్రియను లబ్ధిదారులకు పథకాలను అందివ్వాలని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అధికారులకు సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఖేడ్ మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్ నారాయణఖేడ్ ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, నగల్ గిద్ద మండల ఎంపీడీవో మహేష్ కులకర్ణి, మనుర్ మండల ఇంచార్జీ ఎంపీడీవో హైమద్ హుస్సేన్ ,కల్హేర్ ఎంపీడీవో రమేష్ బాబు, సిర్గాపూర్ ఎంపీడీవో మల్సూర్ నాయక్, కంగ్టి ఎంపీడీవో సత్యయ్య, నిజాంపేట్ మండల ఎంపీడీవో సంగ్రామ్ శంకరంపేట్ మండల సూపరిండెంట్ తదితర అధికారులు పాల్గొన్నారు



# గ్రామ పాలన అధికారుల పరీక్షకు సర్వం సిద్ధం : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.....గ్రామ పాలన అధికారుల పరీక్షకు ఏర్పాట్లు పూర్తి అయినట్లు శనివరం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఒక ప్రకటనలో వెల్లడించారు.గ్రామ పాలన అధికారుల నియామకం కోసం స్క్రీనింగ్ టెస్ట్ / అర్హత పరీక్ష నిర్వహణ – ఏర్పాట్లు "గ్రామ పలానా ఆఫీసర్" స్క్రీనింగ్ అర్హత పరీక్ష 25-05-2025న ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1:30 వరకు సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించబడుతుందని తెలిపారు.అభ్యర్థులు ...అభ్యర్థి పాస్‌పోర్ట్ ఫోటోను నిర్దేశించిన ప్రదేశంలో అతికించాలి లేకుంటే, పరీక్షకు ప్రవేశం నిరాకరించబడుతుందనీ, హాల్ టికెట్‌ను పరీక్ష కేంద్రం ప్రవేశ ద్వారం వద్ద , పరీక్షా హాలులో కూడా చూపించాలి, లేని పక్షంలో అభ్యర్థులు పరీక్ష రాయడానికి అనుమతించబదన్నారు.నామినల్ రోల్స్‌లో అతికించడానికి అభ్యర్థి పరీక్షా హాలులో ఒక పాస్ పోర్ట్ సైజు ఫోటోను చూపించాలన్నారు. అభ్యర్థులు అసలు పరీక్ష తేదీకి ఒక రోజు ముందు తమకు కేటాయించిన పరీక్షా కేంద్రాన్ని సందర్శించి, వారి పరీక్షా కేంద్రం గురించి నిర్ధారించుకోవాలని సూచించారు. పరీక్ష ప్రారంభానికి ఒక గంట ముందు అభ్యర్థులను పరీక్ష హాలులోకి అనుమతిస్తారన్నారు.ఉదయం 10:00 గంటల తర్వాత అభ్యర్థులను పరీక్ష హాలులోకి అనుమతించరు. అభ్యర్థులు ఒక నిమిషం ఆలస్యమైనా పరీక్ష హాలులోకి అనుమతించబడరు, పరీక్ష ముగిసే వరకు బయటకు వెళ్లడానికి అనుమతించబడరు.అభ్యర్థులు మొబైల్ / సెల్యులార్ ఫోన్లు, టాబ్లెట్లు, పెన్ డ్రైవ్లు, బ్లూటూత్ పరికరాలు, మణికట్టు గడియారాలు, వాచ్ కాలిక్యులేటర్లు, లాగ్ టేబుల్స్, వాలెట్లు, పర్సులు, నోట్స్, చార్టులు, వదులుగా ఉన్న షీట్లు లేదా రికార్డింగ్ పరికరాలను శరీరానికి లేదా జేబుల్లో పెట్టుకొని తీసుకెళ్లకుండా తనిఖీ చేయబడతారు.అభ్యర్థులు, ముఖ్యంగా మహిళలు హ్యాండ్‌బ్యాగులు / జోలాస్ / పౌచ్‌లు మొదలైన వాటిని తీసుకొని పరీక్షకు రాకూడదని సూచించారు.అభ్యర్థుల విలువైన వస్తువులు లేదా వస్తువులను భద్రపరచడానికి ఎటువంటి నిల్వ సౌకర్యం పరీక్షా కేంద్రాలలో అందుబాటులో లేదనీ,అభ్యర్థులు పరీక్షా హాలులోకి (1) నలుపు/నీలం బాల్ పాయింట్ పెన్నులు (ii) హాల్ టికెట్ మరియు (iii) ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా గుర్తింపు కార్డు, ప్రాధాన్యంగా ఆధార్ మాత్రమే తీసుకెళ్లాలి.ఇతర రంగుల పెన్నులు నిషేధించబడ్డాయి.ఇంక్/జెల్ పెన్నులను ఉపయోగించవద్దనీ ,పరీక్ష సమయంలో, అభ్యర్థి ఇన్విజిలేటర్ సమక్షంలో హాల్ టికెట్‌పై తన సంతకం చేయాలన్నారు. హాల్ టికెట్ పై ఉన్న నిబంధనలు పూర్తి గా పాటించాలన్నారు.

# గో సంరక్షణ చట్టాన్ని అమలు చేయలి

## : తాహసిల్దార్ కు ఎస్సై కి వినతిపత్రం అందజేసిన గోసంరక్షణ సమితి-భజరంగ్ దళ్ -వి హెచ్ పి



చిన్నశంకరంపేట:మేజర్ న్యూస్ : బక్రీద్ పండుగ ను దృష్టి లో పెట్టుకుని గో వధ జరగకుండా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని చిన్నశంకరంపేట మండల తహసిల్దార్ అబ్దుల్ మన్నన్ కు స్థానిక పోలీస్ స్టేషన్లో శనివారం గో సంరక్షణ చట్టాన్ని అమలు చేయాలని కోరుతూ గోసంరక్షణ సమితి -విశ్వ హిందూ పరిషత్-భజరంగ్దళ్ -ప్రతినిధులు శనివారం నాడు వేర్వేరు గా వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో గోవుల అక్రమ రవాణా జరగకుండా ప్రభుత్వ అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. గో సంరక్షణ చట్టానికి వ్యతిరేక చర్యల కు పాల్పడితే తమ గో సంరక్షణ సమితి మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ప్రతిఘటిస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బజరంగ్ దళ్ వి హెచ్ పి నాయకులు నీలా శ్యామ్, రవీందర్, సతీష్ మాజీ ఉపసర్పంచ్ మహేందర్, బండారు శంకర్, బిజెపి మండల శాఖ అధ్యక్షుడు రాజు తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ లో జరిగిన సీఎం రేవంత్ రెడ్డి మీటింగ్ అట్టర్ ఫ్లాప్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం మీడియా సమావేశం ఏర్పాటు చేసినా ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డీ భూపాల్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జహీరాబాద్ నందు వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడానికి హాజరైన రాష్ట్ర ముఖ్య మంత్రి హాజరై అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభించడం జరిగింది కానీ అవి అన్ని కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేసినది కానీ రేవంత్ రెడ్డి సర్కార్ కొత్తగా సంగారెడ్డి జిల్లాకు ఎలాంటి నిధులు తీసుకురాకుండా వారి డబ్బా కొట్టుకోవడానికి మాత్రమే వచ్చారన్నారు ముఖ్యంగా మహిళలకు 2500 ఇవ్వలేదు కళ్యాణ్ లక్ష్మి పథకం ద్వారా ఉన్న ఒక లక్ష రూపాయల కఠినంగా ఒక తులం బంగారం ఇవ్వలేదు పెన్షన్ దారులకు వృద్ధులకు వితంతువులకు ఒంటరి మహిళలకు 4000 వేలు ఇస్తామని ఇవ్వలేదు వికలాంగులకు 6000 ఇస్తామని ఇవ్వలేదు ఎలాంటి కొత్త పనులు ప్రారంభించకుండా పాత నిధులకు తోటే నిర్మించినటువంటి వాటిని ప్రారంభించి మేము అని ప్రగల్బాలు చెప్పుకొస్తున్నారు ముఖ్యంగా నారాయణఖేడ్ నియోజకవర్గానికి ఎలాంటి నిధులు కూడా ఇవ్వడానికి ముఖ్యమంత్రి శుభకంగా లేరు అనేది ఆ సభాముఖంగా తెలుస్తుంది ఎందుకంటే నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అడిగిన నిధులకు ముఖ్యమంత్రి సమాధానం ఇస్తూ ప్రయత్నం చేస్తాము అని తెలిపినారు కానీ నిధులు మంజూరు చేస్తానని ఎలాంటి హామీ ఇవ్వలేని ముఖ్యమంత్రి నారాయణఖేడ్ నియోజకవర్గాన్ని ఇక్కడున్న ఎమ్మెల్యే ఎంపీ ఇంకా ఇలాంటి అభివృద్ధి పనులు చేస్తారు ప్రజలు గమనించాలన్నారు ముఖ్యంగా ముఖ్యమంత్రి కనీసం స్టేజి మీద మాట్లాడ్డానికి కూడా అవకాశం ఇవ్వలేదని ఎద్దేవా చేశారు ఎమ్మెల్యే మాట్లాడుతూ మాకు ముఖ్యమంత్రికి మంచి సన్నిహితమని మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారు కానీ నారాయణఖేడ్ నియోజకవర్గానికి కానీ నారాయణఖేడ్ మున్సిపాలిటీ గాని ఎలాంటి అభివృద్ధి నిధులు తెచ్చిన పాపాన పోలేదు ముఖ్యంగా ఇంటిగ్రేటెడ్ పాఠశాలని సిర్గాపూర్ వాసర్ దగ్గర శంకుస్థాపన చేసినప్పటికీ ఎలాంటి నిధులు మంజూరు కాలేదు పనులు ప్రారంభం కాలేదు ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం నవోదయ పాఠశాలను జిల్లాకు మంజూరు చేయగా ఎంపీ చేతగానితనంతో ఆందోళ నియోజకవర్గానికి నవోదయ పోవడం చాలా బాధాకరమన్నారు అలాగే బసవేశ్వర సంగమేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే చేసిన పనులు తప్ప కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక చేసింది ఏం లేదని ఎద్దేవా చేశారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, వైస్ చైర్మన్ పరశురాం మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు జగదీశ్వర్ చారి, మాజీ ఎంపీటీసీ ముజామిల్ మండల పార్టీ అధ్యక్షులు విట్టల్ రావు పటేల్ నాయకులు లక్ష్మణ్ నాయక్, ఉబేద్, ప్రశాంత్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో వ్యక్తి మృతి



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామానికి చెందిన తంగేళ్లపల్లి సత్యం 37 సం:: రాలు గత 10 రోజుల క్రితం అకస్మాత్తుగా గుండె నొప్పి రావడంతో ఆర్వీఎం హాస్పిటల్ లో హార్ట్ కు సంబంధించిన సర్జరీ చేసి స్టంట్ వేయడం జరిగింది. మళ్లీ రెండు రోజుల తర్వాత చెకింగ్ కొరకు వెళ్లవలసి ఉండేది.ఈరోజు అకస్మాత్తుగా హార్ట్ తో నొప్పి రావడంతో హాస్పిటల్ తీసుకెళ్తుండగా మార్గమధ్యంలో మరణించడం జరిగింది. సత్యం నిత్యం డ్రైవింగ్ చేస్తూ కుటుంబ జీవనం కొనసాగిస్తున్నాడు. భార్య అపర్ణ పాఠశాలలో మధ్యాహ్న భోజనం వండుతూ పిల్లలను చదివించుకుంటున్నారు. ఈ కడుపేదరిక కుటుంబాన్ని నిండు మనసుతో ప్రభుత్వమే ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు. మృతుడు సత్యం కు భార్య అపర్ణ,ఇద్దరు కూతుర్లు పెద్ద కూతురు కీర్తన చిన్న కూతురు శ్రీనిక ఉన్నారు. కుటుంబాన్ని పోషించే పెద్ద దిక్కును కోల్పోవడంతో భార్యాపిల్లలు అనాధాలు అయ్యే అవకాశం ఉంది, ఈ కుటుంబాన్ని ప్రభుత్వం దాతలు ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు. తండ్రి దూరమైన ఇద్దరు ఆడపిల్లలను చూసి మహిళలు కన్నీరు అయ్యారు.

# తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది : మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



చిన్న శంకరంపేట మేజర్ న్యూస్ : జిల్లాలో అకాల వర్షాలు వల్ల తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేసేలా ప్రభుత్వం తరపున అన్ని చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా చిన్న శంకరంపేట్ మండలం అంబుజిపేటలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక తహసిల్దార్ అబ్దుల్ మన్నన్ తో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు కేంద్రంలో ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని, కొనుగోళ్ల రిజిస్టర్ లను, వడ్లు తూర్పారపట్టే విధానాన్ని తనిఖీ చేశారు. రైతుల నుంచి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వలు, మిల్లులకు తరలించిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... అకాల వర్షాలు పడుతున్న కూడా కొనుగోలు కేంద్రాల్లో దాన్యం తడవకుండా తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత తాసిల్దార్ ల ద్వారా రైతులకు అవగాహన కల్పిస్తున్నామని ప్రకృతి వైపరీత్యాల అకాల వర్షాలు వల్ల కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిచినా కూడా వడ్లు కొనుగోలు చేస్తున్నామన్నారు. రైతులకు భరోసా కల్పించారు.కొనుగోలు చేసిన ధాన్యానికి రైతుల అకౌంట్లో డబ్బులు వెనువెంటనే జమ అయ్యే విధంగా చూస్తున్నామన్నారు. సన్న వడ్లకు బోనస్ కూడా అందుతుందన్నారు. ఈరోజు వరకు 2 లక్షల 60. వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, గత సంవత్సరం ఇదే సమయం ఇదే రోజు వరకు 2.30 లక్షల వరి ధాన్యం కొనుగోలు చేసినట్లు వివరించారు. గత సంవత్సరంతో పోలిస్తే 28 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని అధికంగా మరియు త్వరగా కొనుగోలు చేయడం జరిగిందని వివరించారు. అధిక వర్షాలను దృష్టిలో పెట్టుకుని గడిచిన వారం రోజుల్లో కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని తరలించడానికి 100 లారీలను సమకూర్చుకొని, ఈరోజు నుంచి సిద్దిపేట నుంచి మరో 50 లారీలను సిద్ధం చేసుకుని మొత్తం 730 లారీల ద్వారా కొనుగోలు కేంద్రాల ధాన్యం తరలించడానికి అందుబాటులో ఉన్నాయని చెప్పారు. నియోజకవర్గంలో ఇప్పటికే దాదాపుగా120 సెంటర్లలో ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యాయని, నెలాఖరు వరకు మిగిలిన కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణను త్వరితగతిన పూర్తిచేసి, మిల్లులకు తరలించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, లారీల కొరత రాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కేంద్ర నిర్వాహకులను ఆదేశించారు. వర్షాలను దృష్టిలో పెట్టుకుని సిద్దిపేట జిల్లాకు 30 వేల మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని తరలించేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. జిల్లాలోని మొత్తం 498 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో 120 ధాన్యం కొనుగోలు సెంటర్లు కొనుగోలు పూర్తి చేయడం జరిగింది. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం తరపున అన్ని చర్యలు తీసుకుంటూ జిల్లాలో కొనుగోలు ప్రక్రియ పూర్తి చేస్తామని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో చిన్న శంకరంపేట తాసిల్దార్ మన్నన్, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ మను చౌదరి

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : నేడు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో నిర్వహించనున్న గ్రామ పాలన అధికారుల పరీక్ష ఏర్పాట్లను శనివారం రోజున జిల్లా కలెక్టర్ మను చౌదరి సందర్శించారు. ఈ సందర్భంగా పరీక్ష నిర్వహించే గదులను పరిశీలించి గాలి, వెలుతురు సరిగా వచ్చేలా చూడాలని, గోడ గడియారం ఏర్పాటు చేయాలని, త్రాగునీరు అందుబాటులో ఉంచాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్ష రాసే అభ్యర్థులు ఉదయం 9:30 కు పరీక్ష హాల్లోకి అనుమతించి పరీక్ష పూర్తయ్యే 1:30 గంటల వరకు బయటకు పంపరాదని అన్నారు. ఇన్విజిలేటర్లతో మాట్లాడుతూ పరీక్షకు 142 మంది అభ్యర్థులు హాజరవుతారని ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని ప్రతి ఒకటి నిబంధనల ప్రకారం టైం టు టైం పరీక్ష రాసే అభ్యర్థులకు తెలియజేయాలని అన్నారు. అలాగే పరీక్ష రాసే అభ్యర్థులు వారి వెంట హాల్ టికెట్ తో పాటు 2 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, బ్లాక్ లేదా బ్లూ బాల్ పాయింట్ పెన్ను, గుర్తింపు కార్డును మాత్రమే తీసుకుని ఉదయం 9:30 గంటలలోపు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్, డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ సునీత, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, కలెక్టరేట్ ఏవో అబ్దుల్ రెహమాన్, తాసిల్దార్ సలీమ్ మియా, అసోసియేట్ ప్రొఫెసర్ అయోధ్య రెడ్డి తదితరులు ఉన్నారు.



# ప్రైవేట్ పాఠశాలలు వద్దు ప్రభుత్వ బడులే ముద్దు

## విద్యాప్రమాణాల అభివృద్ధికై కృషి : జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి



ములుగు మేజర్ న్యూస్ : గత ఐదురోజులుగా ములుగు మండలంలో జరుగుచున్న ఉపాధ్యాయ శిక్షణా తరగతులు నేటితో ముగిసాయి. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికై కృషి జరుగు యన్నట్లు డీఈవో శ్రీనివాస్ రెడ్డి మండల విద్యా శాఖాధికారి ఉదయ భాస్కర్ రెడ్డి తెలిపారు. జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉపాధ్యాయునికి నూతన పద్ధతులు నేర్చుకుని శిక్షణ పొంది పాఠశాల స్థాయిలో అమలు పరచడం కోసం ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఉపాధ్యాయుల యొక్క సామర్థ్యాలు పెంచడం కోసం ఆ సమాజాల విద్యార్థుల యొక్క భవిష్యత్తును తీర్చిదిద్దడం కోసం ఈ శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయడమైనది జిల్లాలో అన్ని స్థాయిల ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేయడం జరిగినది అదేవిధంగా రాష్ట్రస్థాయిలో కూడా శిక్షణ కార్యక్రమాలు ఉంటుంది పాఠశాల స్థాయిలో ఉపాధ్యాయుల సమావేశ ఏర్పాటు చేయాలని సూచించడం జరిగిందన్నారు.

మండలం లోని ప్రాథమిక ప్రాథమికోన్న పాఠశాలల్లో పనిచేయుచున్న (%ూ+ు%) ఉపాధ్యాయులందరు శిక్షణ ఇచ్చినట్లు ఆయన తెలిపారు పాఠశాలలు ప్రారంభమైన నాటి నుండి పటిష్ట ప్రణాళిక నూతన బోధనా పద్ధతుల ద్వారా తరగతి విద్యార్థులకు విద్య అందించనున్నట్లు తెలిపారు. దీని ద్వారా పాఠశాలలో ప్రవేశాలు పెరిగే అవకాలున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాలలో భాగంగా మండల రిపోర్సీ ఉపాధ్యాయులు నిర్దేశించిన లక్ష్యాలు అన్ని ఉపాధ్యాయులు పూర్తి వివరంగా వివరించడం జరిగిందన్నారు. RPలు ప్రీతి, కల్పన, లలిత, అంరెడ్డి, రాజనర్సింలు, రమేష్, సీలూరాం, శ్రీనినాసచారాలు పాల్గొన్నారు రాష్ట్ర రిసోర్స్ పర్సన్ గ్రామబి క్రాంతి మేడం శిక్షణాకార్యక్రతులను పర్యవేక్షించారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవంకు మంత్రికి ఆహ్వానం



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం,పునర్నిర్మాణంలో భాగంగా కుకునూరుపల్లి గౌడ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 30న శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రాణ ప్రతిష్ట మరియు కళ్యాణం మహోత్సవం సందర్భంగా శనివారం మినిస్టర్ క్వార్టర్స్ లో రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రాణ ప్రతిష్ట ఆహ్వాన పత్రికను అందజేసిన గౌడ సంఘం సభ్యులు,మంత్రి సానుకూలంగా స్పందించి హాజరవుతానని తెలిపారు.

# బొల్లారం మున్సిపాలిటీలో మారిన విద్యుత్ అధికారుల నంబర్లు

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని విద్యుత్ అధికారుల చారవాణి నెంబర్లు మార్చినట్లు ఏడిఈ మాధవరావు, ఏఈ రామకృష్ణారెడ్డి తెలిపారు. విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పాత చారవాణి నంబర్లు మారాయన్నారు.మారిన నంబర్లను మీడియాకు వెల్లడించారు.

ఏఈ బొల్లారం 8712473238,
ఏడిఈ బొల్లారం 8712473233,
బొల్లారం ఎస్ఎస్ -1. 8712473255
బొల్లారం ఎస్ఎస్ -2. 8712473254
బొల్లారం ఎస్ఎస్ -3. 8712473256
బొల్లారం ఎస్ఎస్ -4. 8712473273

మార్చబడిన నెంబర్లను మున్సిపల్ ప్రజలు గమనించి విద్యుత్ సమస్యల పరిష్కారానికి ఈ నెంబర్లలో ఫిర్యాదు చేయాలని అధికారులు కోరారు.

# రైతులను మోసం చేస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవు



చేర్యాల ,మెజర్ న్యూస్ : నకిలీ విత్తనాలు నకిలీ పురుగుల మందులతో రైతులను మోసం చేసే వారిపై చట్ట ప్రకారం చర్యలు తప్పవని సీఐ శ్రీను, మండల వ్యవసాయ అధికారి భోగేశ్వర్ అన్నారు.శనివారం రోజున మండల కేంద్రంలో నీ పలు ఫటిలైజర్స్ , సీడ్స్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఎరువుల మందులు విత్తనాలు కొనేటప్పుడు తప్పకుండా షాపు నుండి బిల్లు రసీదు తీసుకోవాలన్నారు.కుళ్ల విత్తనాలు, విడి విత్తనాలు కొనుగోలు చేయవద్దన్నారు.పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం సీడ్స్ అండ్ ఫర్టిలైజర్ షాపులలో తనిఖీల నిర్వహించడం జరిగిందన్నారు. స్టాక్ రిజిస్టర్, డెలివరీ రిజిస్టర్, బిల్ బుక్, తదితర రికార్డ్స్ తనిఖీ చేసి షాప్ లో ఉన్నా సీడ్స్ మరియు ఫర్టిలైజర్ పరిశీలించారు. నకిలీ విత్తనాలు, కాలం చెల్లిన విత్తనాలు, కాలం చెల్లిన పురుగుమందులు, నకిలీ పురుగు మందులు అమ్మే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తరచుగా షాపులను తనిఖీ చేయడం జరుగుతుందని, రైతులను మోసం చేయాలని చూసే షాపు యజమానులపై కఠినంగా వ్యవహరిస్తామని, రైతులు కూడా అప్రమత్తంగా ఉండి వ్యవసాయ అధికారులు సూచించిన విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. ఏ షాపులో కొన్న తప్పకుండా బిల్ తీసుకోవాలని సూచించారు. గ్రామాలలో వి డి విత్తనాలు, ఎక్కడైనా నకిలీ విత్తనాలు ఉన్నట్లు నకిలీ పురుగు మందులు కాలం చెల్లిన పురుగుమందులో విత్తనాలు ఎవరైనా అమ్ముతున్నట్లు సమాచారం వస్తే వెంటనే డయల్ 100 లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ సమాచారం అందించాలని సూచించారు. లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కంట్రోల్రూమ్ నెంబర్ 8712667100కు సమాచారం అందించాలని సూచించారు.

# దళితులు ఎస్టీలు బీసీలు బలహీన వర్గాల వైపు ఉంటారా? దొరవైపు ఉంటారా?

**- ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సమాధానం చెప్పాలి - చౌదర్పల్లి సర్వేనెంబర్ 294లో దళితులకు ఎస్టీలకు బీసీలకు చెందిన అసైన్డ్ భూములు అన్యాక్రాంతం**
**- ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య దళితులకు ఎస్టీలకు బీసీలకు చెందిన భూములు ఇప్పియ్యాలే - చెరుకు శ్రీనివాస్ రెడ్డి గురించి అవాకులు చావాకులు మాట్లాడటం తగదు : దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్**

అక్బర్ పేట భూంపల్లి మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దుబ్బాక బ్లాకు కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ మాట్లాడుతూ గత శనివారం రోజున ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ అక్బర్ పేట భూంపల్లి మండలంలోని చౌదర్పల్లి గ్రామంలో 294 సర్వే నెంబర్లు కేవలం వద్దే కులస్తులు. బీసీలు మాత్రమే ఉన్నారని చెరుకు శ్రీనివాస్ రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ఇది చాలా బాధాకరమైన విషయమని తెలిపారు. వెట్టి చాకిరి నిర్మూలన చట్టం కింద 294 సర్వే నెంబర్ లో ప్రభుత్వము దళితులకు, ఎస్సీలకు, బీసీలకు ఈ యొక్క భూమిని ధర్మాజీపేట చౌదర్పల్లి గ్రామాలకు చెందిన దళితులు, ఎస్టీలు, బీసీలు ఇచ్చిందని తెలిపారు. దళితులు, ఎస్టీలు, బీసీల బలహీన వర్గాల యొక్క అసైన్డ్ భూమిని పట్టాగా మార్చుకొని మళ్లీ దొరలు అన్యాయం చేస్తున్నారని ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ గా ఉన్న బక్కి వెంకటయ్య ఈ వర్గాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దళితులు, ఎస్టీలు, బీసీల బలహీన వర్గాల వైపు ఉంటారా లేదా దొర వైపు ఉంటారా ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య చెప్పాలని డిమాండ్ చేశారు. వారి యొక్క అసైన్డ్ భూములను తిరిగి వారికి ఇప్పించాల్సిందిగా ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ను కోరారు. తాను రాజ్యాంగబద్ధమైన పరిధిలో ఉన్నానని తనకు రాజకీయాలు అంట గట్ట వద్దని చెప్పడం దుబ్బాక నియోజకవర్గ ప్రజలు నవ్వుకుంటున్నారని తెలిపారు. గత శనివారం ప్రెస్ మీట్ పెడుతూ కూడా దుబ్బాక బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తో పెట్టడం మీరు బిఆర్ఎస్ పార్టీకి ఊడిగం చేస్తున్నట్లు ఉందని తెలిపారు. రోజు మీరు బిఆర్ఎస్ పార్టీ




నాయకులతోటి చేస్తున్న రాజకీయ కార్యకలాపాలను దుబ్బాక నియోజకవర్గం ప్రజలు గమనిస్తున్నారని ఇకనైనా చెరుకు శ్రీనివాస్ రెడ్డి గురించి అవాకులు చివాకులు మాట్లాడడం మానుకోవాలన్నారు. చౌదర్పల్లి సర్వేనెంబర్ 294 అసైన్డ్ భూములను దళితులకు, ఎస్సీలకు, బీసీలకు ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏలూరు కమలాకర్ మండల ప్రధాన కార్యదర్శి కోనపురం బాలు యాదవ్ తాజా మాజీ సర్పంచ్ గుండా శంకర్ తాజా మాజీ ఎంపిటిసి అబ్బుల ఉమారాణి బాలా గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి ఉత్తం నరేష్, మిద్దె ఎల్లా గౌడ్ గడ్డం యాదగిరి చుక్క పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్ : రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని చోటుచేసుకుంది. ఎస్ఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం గజ్వేల్ మండలం కొడకండ్ల గ్రామానికి చెందిన తలారి కరుణాకర్ (26)సం తండ్రి నర్సింలు శనివారం కుకునూరుపల్లికి కూలి పనికి వెళుతుండగా హైదరాబాదు నుండి సిద్దిపేట వైపు వెళ్తున్న కారు అతివేగంగా నడుపుతూ రోడ్డు దాటుతున్న తలారి కరుణాకర్ ను ఢీకొట్టగా కారు అద్దం పై పడి తలకు బలమైన రక్తం గాయాలు అయ్యాయి. వెంటనే స్థానికులు 108 అంబులెన్స్ సహాయంతో గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా డ్యూటీ డాక్టర్లు పరిశీలించి మృతి చెందాడని తెలిపారు. మృతునికి భార్య కవిత ఇద్దరు కుమార్తెలు హన్సిక 2సం అనక్య 7 నెలల పాపం ఉన్నారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

# మానవసేవే మాధవసేవ



మర్కుక్ మేజర్ న్యూస్: మానవసేవే మాధవసేవ అని గజ్వేల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు పండరి అన్నారు. శనివారం మండలంలోని గణేష్ పల్లి గ్రామానికి చెందిన రెండు నిరుపేద కుటుంబాలకు తన పెళ్లి రోజు సందర్భంగా డొనేషన్ సంస్థ సౌజన్యంతో పండరి, నాగమణి దంపతుల సహకారంతో నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. గణేష్ పల్లి గ్రామానికి చెందిన పుట్ట దుర్గ ప్రసాద్ తల్లిదండ్రులను కోల్పోయి అనాథగా మరి తాత దగ్గర పెరుగుతున్నాడు. బొల్లారం వెంకమ్మ ముగ్గురు కూతుర్ల పెళ్లిలు చేసింది వయోభారంతో ఇబ్బందులు ఎదుర్కొన్న విషయాన్ని తెలుసుకున్న స్థానిక సర్పంచ్ మంజుల శ్రీరామ్ లు, పండరికి తెలియజేయడంతో డొనేషన్ ద్వారా వారికి నిత్యవసర సరుకులు అందించడంతోపాటు దుర్గాప్రసాద్ చదువుకు అయ్యే ఖర్చులను భరిస్తారని పండరి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డొనేషన్ సంస్థ సభ్యులు బిక్షపతి, రామచంద్రారెడ్డి,అజీజ్ పాషా శ్రీశైలం, గణేష్ పల్లి ఉప సర్పంచ్ మహేష్, నాయకులు రామరాజు, కరుణాకర్,యాదగిరి తదితరులున్నారు.

# శౌచాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

**: దుబ్బాక పుర కమిషనర్ మట్ట శ్రీనివాస్ రెడ్డి**




దుబ్బాక మేజర్ న్యూస్: దుబ్బాక పురపాలికలోని అంగడి బజార్లో నూతనంగా ఆధునికరించిన శౌచాలయాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని దుబ్బాక పుర కమిషనర్ ఎం. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శనివారం అంగడి బజార్లో ఇటీవల మరమ్మత్తులు చేపట్టిన శౌచాలయాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వచ్ఛ దుబ్బాకలో భాగంగా బహిరంగ ప్రాంతాల్లో మలవిసర్జనలు నిషేధమని తెలిపారు. అంగడి బజార్ లోని శౌచాలయాలు నిర్వహణ లేక అద్వాన స్థితిలో ఉండడంతో ఒక ప్రైవేటు ఏజెన్సీ సహాయంతో మరమ్మత్తులు చేపట్టి వాటిని సుందరంగా తీర్చిదిద్దామన్నారు. ఈ శౌచాలయాల నిర్వహణను ఆ ఏజెన్సీ వారికే అప్పగించినట్లు తెలిపారు. శౌచాలయాల మెరుగైన నిర్వహణ కొరకు ప్రజలు కొంత రుసుమును చెల్లించి వాటిని వినియోగించుకోవాలని సూచించారు. ఈ శౌచాలయాలు అందుబాటులోకి రావడంతో ప్రతి శనివారం అంగడి బజార్లోకి వచ్చే వ్యాపారులు వినియోగదారుల ఇబ్బందులు తీరతాయన్నారు. ఆయన వెంట శానిటరీ ఇన్స్పెక్టర్ దిలీప్ జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్ పుర సిబ్బంది తదితరులు ఉన్నారు.

# గో రక్షణకు సహకరించాలని కోరుతూ మెమోరాండం అందజేత



సిద్దిపేట:మేజర్ న్యూస్: విశ్వహిందూ పరిషత్ సిద్దిపేట జిల్లా గో రక్షా విభాగం ఆధ్వర్యంలో శనివారం సిద్దిపేట పట్టణం టూ టౌన్ పోలీస్ స్టేషన్ సిఐ ఉపేందర్ ను కలిసి మెమోరండం అందజేశారు. ఈ సంధర్భంగా మెదక్ విభాగ్ సహ కార్యదర్శి గ్యాదరి రాజారామ్ మాట్లాడుతూ రాష్ట్రంలో చట్ట విరుద్ధంగా కొనసాగుతున్న గో వధ శాలలను తక్షణమే మూసివేయాలని ఆక్రమణలకు గురైన గోచార భూములకు విముక్తి కల్పించాలని కోరారు. బక్రీద్ సందర్భంగా గోరక్షకులు ఆవులను పట్టుకొని పోలీసులకు తెలియజేసే విధంగా గోరక్షకులకు గుర్తింపు పత్రాలు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని కోరారు.
ప్రస్తుతం గుర్తింపు పొందిన గోశాలలకు నిధులు కేటాయించాలని ప్రతి జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో గో శాలలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో బుస నరేష్,మురార్కర్ సాయి కుమార్,చిట్టాపురం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# సి పి ఎం ఆధ్వర్యంలో

## తహసీల్దార్ కు వినతి పత్రం అందజేసిన

## : సి పి ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాలస్వామి


అక్బర్ పేట భూంపల్లి మేజర్ న్యూస్: మండల పరిధిలోని చౌదర్ పల్లి ఎనగుర్తి గ్రామాల పరిధిలోని 294 సర్వే నంబర్ లో క్రయవిక్రయాలను రద్దు చేసి రైతులకు న్యాయం చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కు. వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ సర్పంచ్ కాముని గోపాలస్వామి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్లబండి శశిధర్ సిపిఎం మండల కార్యదర్శి లింగంపేట ఎల్లయ్య, మండల కమిటీ సభ్యులు శాతరాసి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జీలుగా ,జనుము విత్తనాలు పంపిణీ : మండల వ్యవసాయ అధికారి భోగేశ్వర్

చేర్యాల ,మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని రైతు సేవ కేంద్రంలో జీలుగా జనుము విత్తనాలను మండల వ్యవసాయ అధికారి భోగేశ్వర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కావాల్సిన రైతులు రైతు పట్ట పాసుబుక్ ఆధార్ కార్డు ఫోన్ నెంబర్ తప్పకుండా జీరాక్స్ లు రైతులు తీసుకొని రైతు వేదికలకు రావాలని అన్నారు. ఈ పర్మిట్ ను అగ్రో సేవ కేంద్రం చంద్రరెడ్డికి చూపించి సబ్సిడీ ధర చెల్లించి జీలుగా బ్యాగును తీసుకావాలని సూచించారు. జీలుగా రేటు (2142) 30 కేజీస్ జనుము రేటు (2510) 40 కేజీ ఈ బ్యాగును ఒకటి మూడు ఎకరాల వరకు చల్లుకోవచ్చునని తెలిపారు. రైతు ఎరువులు వాడకం తగ్గించి దిగుబడి పెంచుకొని రైతు ఆదాయం పెంచుకోవచ్చున్నారు. ప్రస్తుతం స్టాక్ వివరాలు 156 బ్యాగులు జీలుగా 75 బ్యాగులు జనుము అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రవళి,అగ్రోస్ సేవ కేంద్రం ప్రతినిధి చంద్ర రెడ్డి, రైతులు పాల్గొన్నారు.




# ఇందిరమ్మ మోడల్ హౌస్ సందర్శించిన మాణిక్యం



కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలంలో కాంగ్రెస్ గవర్నమెంట్ ప్రతిష్ట ఆత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇల్లు మాడల్ హౌస్ నీ సందర్శించిన హౌసింగ్ పిడి మాణిక్యం సందర్శించారు.

# పట్టాలు ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం వర్తింప చేయాలి



## కలెక్టర్ గౌతమ్ పోట్రూను కోరిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

ఎల్బీనగర్ జోన్ (ప్రతినిధి,(మేజర్ న్యూస్): గుడిసెలకు పట్టాలు కలిగిన ప్రజలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం వర్తింప చేయాలని ఎల్బీనగర్ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం మేడ్చల్ కలెక్టర్ కార్యాలయంలో,కలెక్టర్ గౌతమ్ పోట్రూతో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కొద్ది రోజుల క్రితం నాగోల్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ కాలనీలో,650 గుడిసెలు వేసుకొని పట్టాలు కలిగి నివాసం ఉంటున్న పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేసి నిర్మించుకోవడానికి అవకాశం కల్పించాలని కోరారు. పక్కా ఇండ్లు నిర్మించడం వల్ల భవిష్యత్తు లో అగ్ని ప్రమాదాలు, అస్తినష్టం,ప్రాణనష్టం జరగకుండా ఉంటుందని సూచించారు. కలెక్టర్ స్పందిస్తూ..ఇందిరమ్మ ఇండ్లు కట్టుకోదానికి 400 స్క్వేర్ ఫీట్లు ఉండాలన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం కొందరికి 30, 40 గజాల తక్కువ స్థలం ఉన్న వారికి జీ ప్లస్ వన్ నిర్మాణనికి అవకాశం కల్పించాలని కోరారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి, ఈ విషయం గురించి హౌసింగ్ బోర్డు ఎండి తో చర్చించి,పేదలకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కె.చందు, ఫైమిద,నాయకులు పాషా ,సాహెద బేగం,యాదయ్య ,శ్రీనివాస్ ,రాములు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పోలీసు శాఖలో దివ్యాంగుల హక్కుల చట్టం 2016ను కఠినంగా అమలు చేయండి

## డిజిపి జితేందర్ ని కోరిన .. అఖిలభారత వికలాంగుల హక్కుల వేదిక జాతీయ కొల్లి నాగేశ్వరరావు

హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): దివ్యాంగుల హక్కుల చట్టం 2016ను రాష్ట్రంలో అన్ని పోలీస్ స్టేషన్లో అమలు చేసే విధంగా కఠినంగా చర్యలు తీసుకోవాలని, అఖిలభారత వికలాంగుల హక్కుల వేదిక జాతీయ కొల్లి నాగేశ్వరరావు తెలంగాణ డీజీపీ జితేందర్ ను కోరారు. శనివారం రాష్ట్ర డిజిపి కార్యాలయంలో  జితేందర్ డీజీపీ ని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా దివ్యాంగుల పై అగౌరవంగా మాట్లాడుతున్న టువంటి చాలా కేసులు నమోదు చేయుట గురించి అదే విధంగా పోలీస్టేషన్లో రాంపులు వీల్ చైర్స్ దివ్యాంగులకు కాల్చిన సహాయ సహకార అందిచాలని కోరడం జరిగింది. పలు జిల్లాల్లో, హైదరాబాద్ సిటీలో దివ్యాంగులకు అనుకూలంగా పోలీస్ స్టేషన్ లో నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని, దివ్యాంగులు సమస్యలపై పోలీస్ స్టేషన్కు వెళ్తే వారిని మర్యాదపూర్వకంగా స్వీకరించి వారి సమస్యను పరిష్కరించే విధంగా పోలీస్ శాఖ వారు ముందుకు రావాలని, దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ప్రకారం 92వ సెక్షన్ ని విస్తృతంగా ప్రచారం చేయడానికి స్టేట్ లెవెల్ లో పోలీస్ శాఖ వారు అవేర్నెస్ వర్క్ షాప్ ని ఆర్గనైజ్ చేయాలని కూడా కోరారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ,దివ్యాంగుల చట్టం అమలు




చేయడం కోసం రాష్ట్ర పోలీస్ శాఖ ముందుందని,త్వరలోనే పై సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత వికలాంగుల హక్కుల వేదిక రాష్ట్ర నాయకులు జంగిల్ శ్రీనివాస్, పంది శ్రీనివాస్,రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# గౌడియం స్కూల్లో సీబీఎస్ఈ ఆధ్వర్యంలో టీఓటీ సర్టిఫికేషన్ కోర్సు

## ఏపీ, తెలంగాణల నుంచి 76 మంది హాజరు



హైదరాబాద్, మేజర్ న్యూస్: ఇన్స్టిట్యూట్ ఆఫ్ సెక్రటేరియట్ ట్రైనింగ్ అండ్ మేనేజ్‌మెంట్ (ఐఎస్‌టీఎం), కేంద్ర ప్రభుత్వానికి చెందిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ (డీఓపీటీ)లతో కలిసి సీబీఎస్ఈ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ (టీఓటీ) సర్టిఫికేషన్ కోర్సు నిర్వహిస్తున్నారు. ఈ కోర్సు నగరంలోని కొల్లూరు ప్రాంతంలో గల ద గౌడియం స్కూల్లో శనివారం ప్రారంభమైంది. జాతీయ విద్యావిధానం 2020 ఫ్రేంవర్క్ ప్రకారం ఉపాధ్యాయులు సీఈఎస్ఈ రిసోర్స్ పర్సన్లుగా పనిచేసేందుకు ఈ టీఓటీ కోర్సు ఉపయోగపడుతుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి 76 మంది నిపుణులైన ఉపాధ్యాయులను కఠినమైన ఎంపిక పద్ధతి ద్వారా లైవ్ డిమాన్‌స్ట్రేషన్లు, అకడమిక్ పరీక్షలతో దీనికి ఎంపిక చేశారు. విజయవాడలోని సీబీఎస్ఈ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ అధిపతి వి. అరుణ దీప ప్రజ్వలనంతో ఈ కార్యక్రమం సంప్రదాయంగా ప్రారంభమైంది. ఆమెతోపాటు.. రిసోర్స్ పర్సన్లు డీఓపీటీ మాజీ డైరెక్టర్, ఐఎస్‌టీఎం ఫ్యాకల్టీ అయిన మొలోయ్ సన్యాల్, కేరళ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కోఆపరేటివ్ మేనేజ్‌మెంట్ (కేఐసీఎంఏ) మాజీ డైరెక్టర్, ప్రొఫెసర్ అయిన డాక్టర్ బీఆర్ ప్రసన్న కుమార్ కూడా ఉన్నారు. ఈ సందర్భంగా గౌడియం స్కూల్ వ్యవస్థాపకురాలు, డైరెక్టర్ కీర్తిరెడ్డి సీబీఎస్ఈ బృందాన్ని సాదరంగా స్వాగతించారు. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమానికి వేదికగా ద గౌడియం స్కూల్‌ను ఎంచుకున్నందుకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయులు వృత్తిపరంగా ఎదగడం అనేది నిరంతర ప్రక్రియ అని ఆమె అన్నారు. ఈ అంశాలపై ఆమెకు ఉన్న ఆసక్తి, దూరదృష్టికి ఈ కార్యక్రమమే నిదర్శనంగా నిలుస్తుంది.

# ఛత్తీస్‌గఢ్ కవలలకు పునర్జన్మ..

## -నెలలు నిండకముందే పుట్టిన అబ్బాయిలు.. -రెండు తెలుగు రాష్ట్రాల్లో మొట్టమొదటిసారి నెలల నిండని కవలలను ఎయిర్ లిఫ్ట్

## -విమానంలో తీసుకొచ్చి.. కిమ్స్ కడల్స్‌లో చికిత్స చికిత్సతో కోలుకున్న చిన్నారులు



హైదరాబాద్, మేజర్ న్యూస్: ఆ ఇద్దరు కవల పిల్లలు ఎక్కడో ఛత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్‌లో పుట్టారు. నెలలు నిండకముందే పుట్టిన వారిద్దరూ 1.4, 1.5 కిలోల బరువు మాత్రమే ఉన్నారు. దానికితోడు ఇద్దరికీ విపరీతమైన ఇన్ఫెక్షన్ల కారణంగా ప్రాణాపాయ స్థితి ఏర్పడడంతో వాళ్లను హుటాహుటిన ప్రత్యేక విమానంలో హైదరాబాద్ లోని కిమ్స్ కడల్స్ కొండాపూర్ ఆస్పత్రికి తరలించారు. ఇక్కడ ఆ కవల అబ్బాయిలకు చికిత్స చేసిన ఆస్పత్రి నియోనాటాలజీ విభాగం క్లినికల్ డైరెక్టర్,ఎన్ఐసీయూ అధిపతి, నియోనాటాలజీ,పీడియాట్రిక్స్ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ అపర్ణ సి ఇందుకు సంబంధించిన వివరాలు తెలిపారు.“ పిల్లలిద్దరిలో ఒకరి పరిస్థితి అక్కడినుంచి తీసుకొచ్చే సమయంలోనే బాగా విషమంగా ఉంది. రక్తంలో ఫంగల్ ఇన్ఫెక్షన్‌తో పాటు డ్రగ్ రెసిస్టెంట్ బ్యాక్టీరియా (క్లెబిసెల్లా) ఇన్ఫెక్షన్ కారణంగా శరీరంలో కీలక అవయవా లన్నీ పనిచేయడం మానేశాయి. దాంతో ముందుగా వెంటిలేటర్ మీద పెట్టి, తర్వాత రక్తపోటుకు సంబంధించిన మందులు, ఇతర మందులు ఇచ్చాం. కిడ్నీలు కూడా పనిచేయక పోవడంతో 24 గంటల పాటు మూత్ర విసర్జన కాలేదు. రెండో బాబుకు ఫంగల్ సెప్సిస్ కావడంతో ముక్కు ద్వారా సీపీఏపీ (కంటిన్యువస్ పాజిటివ్ ఎయిర్ వే ప్రెషర్) ఇవ్వాల్సి వచ్చింది. పిల్లలిద్దరికీ ప్లేట్‌లెట్ కౌంట్ బాగా పడిపోవడంతో పలుమార్లు రక్తం, ప్లేట్‌లెట్లు ఎక్కించాము. ఇలా దాదాపు నెల రోజుల పాటు పలు రకాల చికిత్సలు చేసిన తర్వాత పిల్లలిద్దరికీ ఇన్ఫెక్షన్లు పూర్తిగా తగ్గాయి. తల్లిపాలు తాగగలుగుతున్నారు. బరువు కూడా సుమారు 2000 గ్రాములకు చేరుకున్నారు. ఎన్నిరకాల సమస్యలున్నా పిల్లలిద్దరూ ఇప్పుడు చక్కగా ఉన్నారు. వాళ్లకు రెటీనా స్క్రీనింగ్, వినికిడి పరీక్ష, మెదడు స్కానింగ్ (న్యూరోసోనోగ్రామ్) లాంటి పరీక్షలన్నీ చేస్తే సాధారణంగానే ఉన్నాయి. దాంతో ఇక వారి భవిష్యత్తుకు ఢోకా లేదు. రెండు తెలుగు రాష్ట్రాల్లో కవలల పిల్లల్ని మొదటిసారిగా ప్రత్యేక విమానం లో తీసుకురావడం ఇదే మొదటిసారి. ఆ శిశువులు జన్మించిన 25వ రోజున ఇక్కడ తీసుకవచ్చామని తెలిపారు. కిమ్స్ కడల్స్ ఆస్పత్రిలో డాక్టర్ రాజశేఖర్, ఐసీఏటీటీ బృందం, డా. వంశీ, డా. అరవింద, డా. ప్రణీత , సునీత నేతృత్వంలోని నర్సుల బృందం.. వీళ్లంతా పిల్లలిద్దరినీ కంటికి రెప్పలా కాపాడుకున్నారు. ప్రత్యేకవిమానంలో తీసుకురావడాన్ని చాలా తక్కువమందే భరించగలరు గానీ, దానివల్ల చికిత్సా పరంగా చాలా ప్రయోజనాలు ఉంటాయి. ముఖ్యంగా వైద్యపరంగా అత్యాధునిక సదుపాయాలు, నిపుణులు, అనుభవజ్ఞులైన వైద్యులు అందుబాటులో ఉండడం ఇలాంటి కేసుల్లో చాలా అవసరం. కిమ్స్ కడల్స్ ఆస్పత్రిలో ఎన్ఐసీయూ నిపుణుల ప్రయత్నాలు, వైద్యులు, నర్సులు, డ్రైవర్లు, హౌస్‌కీపింగ్ సిబ్బంది.. ఇలా ప్రతి ఒక్కరూ వీరిని కాపాడడంలో కీలకపాత్రలు పోషించినవాళ్లే” అని డాక్టర్ అపర్ణ తెలిపారు. పిల్లలను డిశ్చార్జి చేసి, తిరిగి వారి స్వరాష్ట్రానికి పంపించారు.



# తెలంగాణ చెఫ్స్ అసోసియేషన్ 6వ వార్షికోత్సవం, క్యులినరీ కాన్‌క్లేవ్ 2025 ఘన ప్రారంభం



బంజారాహిల్స్,మేజర్ న్యూస్: తెలంగాణ చెఫ్స్ అసోసియేషన్ ఆరో వార్షికోత్సవం, క్యులినరీ కాన్క్లేవ్ 2025ను సోమాజిగూడలోని ది పార్క్ హోటల్‌లో ఐఎఫ్సీఏ అధ్యక్షుడు చెఫ్ మంజీత్ సింగ్ గిల్ ప్రారంభించారు. ‘రూట్స్ టు రోబోట్స్ – ది ఎవల్యూషన్ ఆఫ్ క్యులినరీ క్రాఫ్ట్’ థీమ్‌తో నిర్వహితమైన ఈ కార్యక్రమంలో సంప్రదాయ వంటల సంరక్షణ, ఆధునిక సాంకేతికతల సమన్వయంపై చర్చలు జరిగాయి. చెఫ్ ధర్మేంద్ర లాంబా ఈ ఈవెంట్‌ను క్యులినరీ సమాజ నిర్మాణ ఉద్యమంగా అభివర్ణించారు. తెలంగాణ క్యులినరీ లీగ్ 2.0లో రీజెన్సీ కాలేజ్ విజేతగా నిలిచింది. చెఫ్ నిమిష్ భాటియా, చెఫ్ మందార్, బేగం ఫాతిమా షెహనాజ్, రాదమ్మ, చెఫ్ జెర్సన్ ఫెర్నాండెజ్, జితీష్ మోగ్లీల సెషన్‌లు ఆకర్షణీయంగా నిలిచాయి. మోనిన్, గోల్డీ, చెఫ్‌మేట్ తదితర సంస్థలు వినూత్న ఉత్పత్తులను ప్రదర్శించాయి. చెఫ్ సంజీవ్ కుమార్ పాత్రా ప్రత్యక్ష పాక ప్రదర్శన మన్ననలు పొందింది. చెఫ్ విజయబాస్కరన్, చెఫ్ ఎంఎస్ గుప్తా, చెఫ్ సుధీర్ సిబాల్, చెఫ్ విమల్ ధర్, కమల్ కృష్ణన్, మాడ్ మిక్సో హాజరయ్యారు.



ఈనెల మే 27,28,29వ తేదీల్లో, కడపలో తెలుగుదేశం పార్టీ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే “మహానాడు” ప్రాంగణాన్ని సందర్శించి, ఏర్పాట్లను రాష్ట్ర నాయకులతో కలసి పరిశీలించిన టి టీడీపీ రాష్ట్ర యువ నాయకుడు సాయి నాగార్జున తదితరులు –కాప్రా, మేజర్ న్యూస్

# తూప్రాన్ లో గందరగోళం మధ్య కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

## :ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

### - 163 కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మండలంలోని శనివారం ఉదయం ఎమ్మార్వో కార్యాలయం ఆవరణంలో ఎమ్మార్వో శ్రీనివాస్ ఆధ్వరంలో కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు, రెండు పార్టీల మధ్య కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ లో మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కష్టపడి పేద ప్రజల కోసం ప్రభుత్వం దగ్గర డబ్బులు లేకున్నా పేద ప్రజలకు హామీ ఇచ్చినం కాబట్టి హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందు ముందు కొత్త కొత్త పథకాలు తీసుకొచ్చి



రాబోయే రోజులలో కొత్త పథకాలు తీసుకొస్తామని తెలిపారు, అలాగే మహిళలకు ఉచిత ప్రయాణం, పేదలకు సన్న బియ్యం, ఉచిత కరెంటు, 500 పే గ్యాస్ సిలిండర్, అనేక సంక్షేమ పథకాలు పంపిణీ చేస్తున్నామని కొత్త రేషన్ కార్డులు, అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము గజ్వేల్ ఎమ్మెల్యే మాత్రం తన ఫామ్ హౌస్ కు పరిమితమై నెల నెల జీతం తీసుకుపోవడమే తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని ధనక రాష్ట్రాన్ని దివాలా చేశాడని ఆయన పేర్కొన్నారు, గంధం గోళంగా మారింది, డాక్టర్ ఎమ్మెల్సీ యాదవ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వము మొదటగా 50వేల నుండి చెక్కులు పంపిణీ చేసి తర్వాత లక్ష వరకు బిఆర్ఎస్ ప్రభుత్వము పేదలకు తల్లి అకౌంట్ లో జమ చేయాలని ఉద్దేశంతోనే అప్పటి ముఖ్యమంత్రి సంకల్పంతోని కళ్యాణ లక్ష్మి పథకాన్ని ప్రారంభించామని ఆయన తెలిపారు, అలాగే ఈ పథకాన్ని



ఇలాగే కొనసాగి కొనసాగించినందుకు కాంగ్రెస్ పార్టీ అభినందిస్తున్నానని తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ పేదలకు కళ్యాణ లక్ష్మి చెక్కు లక్ష రూపాయలు తులం బంగారం అని చెప్పింది కానీ సాధ్యం కాకపోవడంతో లక్ష యాభై వేల వరకు పెంచాలని ఆయన తెలిపారు, సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒక్కసారిగా లేచి డాక్టర్ ఎమ్మెల్సీ యాదవ రెడ్డిని గజ్వేల్ నియోజకవర్గం ఎమ్మెల్యే కెసిఆర్ ఎక్కడ అని నిలదీశారు , కానీ నెల నెల జీతం మాత్రం తీసుకపోతున్నాడు ఆయన గెలిపించిన ప్రజలకు మాత్రం అకాల వర్షాలు వచ్చి వరి ధాన్యం కుప్పలకు కొనుగోలు కేంద్రాల వద్ద కూడా రాకుండా నెలల జీతం తీసుకుంటున్నాడని కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డిని నిలదీశారు, అతను కూడా అదే విధంగా స్పందించి మేము ప్రతిపక్షంలో నాయకుని ఆధ్వర్యంలోనే పనిచేస్తున్నామని నిత్యం ప్రజల మధ్య తిరుగుతున్నాం మా నాయకుడు రాకున్నా మేము వస్తున్నాం ప్రతి కార్యక్రమంలో పాల్గొంటున్నాం ప్రజల అవసరాలు తెలుసుకుంటున్నాం అని డాక్టర్ ఎమ్మెల్సీ యాదవ రెడ్డి పేర్కొన్నారు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుహాసిని, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి, భూమిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ రవీందర్ గుప్తా,మాజీ మున్సిపల్ చైర్మన్ మామిళ్ల జ్యోతి కృష్ణ, మాజీ కౌన్సిలర్లు నారాయణ గుప్తా, శ్రీశైలం గౌడ్, రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నరసింహారెడ్డి, పాలట రమేష్ బజార్ ఈశ్వ రాజ్, నాగరాజు గౌడ్, మాణిక్ రావు, జింక మల్లేష్, దుర్గం నగేష్, ఉమర్ , అనిల్ కుమార్, గ్రామాల మాజీ ఎంపిటిసిలు మండలంలోని కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు,

# బాక్స్ క్రికెట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మండలంలోని జగన్నాథ్ పూర్ చౌరస్తా వద్ద అమర్ శివకుమార్ నూతనంగా ఏర్పాటు చేసిన విగ్నేష్ బాక్స్ క్రికెట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి శనివారం హాజరై ప్రారంభించి వారికి శుభాకాంక్షలు తెలియజేసిన ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు




విఠల్ రావు పటేల్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పరశురాం, మాజీ ఎంపిటిసి ముజామిల్ ,టీఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు అంజాగౌడ్, మాజీ సర్పంచ్ కృష్ణ, రమేష్, ప్రశాంత్ సాగర్, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# టీజేఎఫ్ ఆధ్వర్యంలో జరిగే రజతోత్సవాలను జయప్రదం చేయండి

## : సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో రజతోత్సవ గోడ పత్రిక ఆవిష్కరణ

సిద్దిపేట:మేజర్ న్యూస్: ఈనెల 31న టీజేఎఫ్ నిర్వహించే రజతోత్సవ వేడుకను విజయవంతం చేయాలని టీయూడబ్ల్యూజే సిద్దిపేట జిల్లా బాధ్యులు గందె నాగరాజు పిలుపునిచ్చారు. శనివారం సిద్దిపేట పట్టణంలోని 5స్థానిక ప్రెస్ క్లబ్ లో టీజెఫ్ రజతోత్సవ వేడుకల గోడ పత్రికను జర్నలిస్టు నాయకులతో కలిసి గందె నాగరాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు నాయకులు నిమ్మ అశోక్,మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో తెలంగాణ జర్నలిస్టు ఫోరం నిర్వహించిన చారిత్రాత్మక పాత్రను తెలియజేయడం కోసమే ఈ నెల 31న టీజేఎఫ్ రజోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. 2001 మే 31న ప్రారంభమైన తెలంగాణ జర్నలిస్టుల ఫోరం 2014లో తెలంగాణ రాష్ట్రం సాధించే వరకు ఎన్నో సందర్భాల్లో క్రియాశీలక పాత్ర పోషించిందని చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో కూడా ఈ యూనియన్ కీలక పాత్ర పోషించిందని వివిధ రాజకీయ పార్టీలను,ప్రజా సంఘాలను,విద్యార్థులను ఒకే వేదిక మీదకు తీసుకువచ్చి తెలంగాణ ఉద్యమంలో టీజేఎఫ్ కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. ఇలాంటి ఎన్నో విషయాలు మరోసారి తెలియ చెప్పడానికి హైదరాబాద్ నెక్లెస్ రోడ్ లోని జలవిహార్ లో టీజేఎఫ్ రజతోత్సవాలు



నిర్వహిస్తున్నామన్నారు. కావున జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు నాయకులు నిమ్మ అశోక్, మహిపాల్ రెడ్డి,సింగోజు మురళీకృష్ణ ఆచార్యులు, మద్దికుంట శ్రీకాంత్,కట్ట నవీన్, చారి,సుదర్శన్,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ ను కలిసిన పడమటి అనంత్ రెడ్డి



కొండాపూర్ మేజర్ న్యూస్ : బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి సిరిసిల్ల శాసనసభ్యులు కేటీఆర్ ను బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు పడమటి అనంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా యువ నాయకులు అనంతరెడ్డి కొండాపూర్ మండలంలో పేద ప్రజల కోసం అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని పార్టీ కోసం పనిచేస్తున్నారని యువతలో మంచి క్రేజీ ఉన్న నాయకుడని ఓ ప్రైవేటు పరిశ్రమ శంకుస్థాపనకు గుంతపల్లి వచ్చినప్పుడు కేటీఆర్ అనంతరెడ్డిని యువతలో మంచి క్రేజీ ఉన్న నాయకుడు అని ప్రశంసించారు. ప్రజల కోసం పార్టీ కోసం పని చేస్తున్నందుకు మంచి భవిష్యత్తు ఉంటుందని కేటీఆర్ తెలిపారు అన్నారు. అనంత్ రెడ్డి మాట్లాడుతూ కేటీఆర్ ను కలవడం సంతోషంగా ఉందన్నారు ఆయన అడుగుజాడల్లో పనిచేస్తూ ప్రజల కోసం పార్టీ కోసం పనిచేస్తానని తెలిపారు.

# రైతులకు జన్మగింజల విత్తనాలు పంపిణీ చేసిన చైర్మన్ మల్లేపల్లి బుచ్చిరెడ్డి



రామచంద్రపురం మేజర్ న్యూస్ : రామచంద్రపురం మండలం రైతులకి జనుము, జీలగ విత్తనములు 50 శాతం సబ్సిడీపై గౌరవ చైర్మన్ శ్రీ బుచ్చిరెడ్డి సొసైటీ ద్వారా విత్తనాలు పంపిణీ చేయడం జరిగింది , ఆయన మాట్లాడుతూ రసాయన ఎరువులు తగ్గించి ఈ పచ్చి రొట్టె ఎరువులు వాడడం వల్ల భూసారం పెరిగి తెగులు పురుగులు తగ్గి మంచి దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు మనోహర వ్యవసాయ అధికారి ప్రసాద్ విస్తరణ అధికారి రాణి మరియు సొసైటీ డైరెక్టర్స్ అయినా రాజ్ కుమార్ మోహన్ రెడ్డి లక్ష్మణ్ పంతులు రాజిరెడ్డి కొల్లూరు మాజీ సర్పంచ్ యాదయ్య మరియు వివిధ రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా పెద్ద చెరువు కట్టపై గంగమ్మ బోనాలు మత్స్యశాఖ డైరెక్టర్ గడప దేవేందర్



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ పట్టణంలోని పెద్ద చెరువు కట్టపై గంగపుత్ర సంఘం మత్స్యశాఖ డైరెక్టర్ గడప దేవేందర్ఆధ్వర్యంలో శనివారం ఘనంగా బ్యాండు మేళాలతోని పలారబండి నృత్యాలతో ఆటపాటలతో ఘనంగా తూప్రాన్ లో బోనాలు గంగపుత్ర సంఘము నుండి మహిళలు బోనాలు ఎత్తుకొని గంగమ్మ మొక్కులు తీర్చుకున్నారు, ఈ సందర్భంగా మత్సశాఖ డైరెక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగా తూప్రాన్ లో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో బోనాలు నిర్వహిస్తున్నామని ప్రతి సంవత్సరం వర్షాలు బాగా పడి చెరువులు నిండి అలుగులు పారుతున్నాయని ఈ సంవత్సరం కూడా చెరువు నుండి అరుగులు పారాలని అమ్మవారిని ముక్కలు చెల్లిస్తున్నాం అలాగే గంగపుత్ర సంఘము నుండి ప్రతి ఒక్కరూ బోనాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు, సంఘ పెద్దలు పార్టీల అధికంగా హాజరై అమ్మవారిమొక్కలు చెల్లించుకుంటున్నారు, ఈ కార్యక్రమంలో గంగ పుత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు తూప్రాన్ అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ శ్రీశైలం గౌడ్, మన్నె శ్రీనివాస్, గంగపుత్ర సంఘం పెద్దలు హాజరై అమ్మవారి యొక్క తీర్థప్రసాద్ సేకరించారు ఈత పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.